బీజేపీతోనే బోరబండ అభివృద్ధి



బోరబండలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్

అల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే బోరబండ అభివృద్ధి సాధ్యమని బీజేపి బీసీ మోర్చా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా అల్లాపూర్ డివిజన్ నేతలు పాల్గొని బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి, బోరబండ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైఫిల్ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి



పి.సందీప్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పి.సందీప్ రైఫిల్ షూటింగ్ అండర్-19లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సోమవారం జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారని ప్రిన్సిపాల్ వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని, ఇది కళాశాలకు గర్వకారణంగా ఉందన్నారు. ఇక్కడ చదువుతో పాటు విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

స్విమ్మర్ సీతారామయ్య యువతకు ఆదర్శం



సీతారామయ్యను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మాజీ సైనికుడు, స్విమ్మర్ సీతారామయ్య నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన 8వ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు, రెండు సిల్వర్ పతకాలు సాధించిన సీతారామయ్యను సోమవారం ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, శర్మ, గుమ్మడి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



● వన భోజనాలు

మిత్రహిల్స్‌లో సోమవారం నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి)

● సమస్యలు పరిష్కరించండి



ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న భరత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సభ్యులు.
- ఫతేనగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి)

కార్మికుల పీఎఫ్ వివరాలు వెల్లడించాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నిజాంపేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు కట్ చేస్తున్న పీఎఫ్ వివరాలను వెల్లడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మమాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగంలో జమ చేస్తున్న పీఎఫ్ వివరాలను తెలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల బిందెల శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'ది హ్యాకథాన్' ప్రారంభం

నిజాంపేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి వార్షిక జాతీయ, సాంకేతిక సింపోజిఎం కన్వెర్జెన్స్ 27వ ఎడిషన్‌లో భాగంగా రెండు రోజుల పాటు జరిగే ది హ్యాకథాన్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డా.మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. 'కన్వెర్జెన్స్ 2కే25ఆర్ కేవలం ఒక హ్యాకథాన్ మాత్రమే కాదు. ఇది ఊహాశక్తి, ఆవిష్కరణ లక్ష్యసాధన వేడుకల'ని ఆయన అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, కళాశాల జర్నల్ సెక్రటరీ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. దేవరయాంజాల్ గ్రామానికి చెందిన గొడుగు బాలరాజు(44) తన ఇంటి ముందున్న భవాని డయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన నిల్చుని ఉన్నాడు. తూముకుంట నుంచి దేవరయాంజాల్ వైపు వస్తున్న డీసీఎం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా తన వాహనాన్ని నడిపి బాలరాజును ఢీకొట్టాడు. దీంతో ఆయన తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

అడుగడుగునా గుంతలే!

- కూకట్‌పల్లి డివిజన్‌లో అధ్వానంగా మారిన రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



కూకట్‌పల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కూకట్‌పల్లి పరిధిలోని పలు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. గంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. ముంబై జాతీయ రహదారిగా పేరుగాంచిన ప్రధాన రహదారిలో ఎక్కడ పడితే అక్కడ గుంతలు కనబడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ద్విచక్రవాహనదారులు వాహనాలు నడుపుతున్నారు. కూకట్‌పల్లి జోనల్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు చాలావరకు దెబ్బతిన్నాయి. వర్షాలతో కంకర తేలడంతో పాటు ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి.

కొట్టుకుపోయిన రోడ్లు..

కూకట్‌పల్లి డివిజన్‌లోని మైత్రినగర్, సాయినగర్, సాయిబాబానగర్‌తో పాటు పలు కాలనీలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. సాయిబాబానగర్ ప్రధాన రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయింది. షాపూర్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట నుంచి వచ్చే వేలాది మంది ఇదే మార్గంలో కూకట్‌పల్లి మెట్రో మీదుగా హైటెక్ సిటీ వైపు వెళ్తుంటారు. ప్రధాన రోడ్డు దెబ్బతినడంతో ఈ మార్గంలో వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, పనుల కోసం వెళ్తున్న రోజువారీ కూలీలు, వ్యాపారస్తులు రోడ్డును చూసి జంకుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల కారణంగా ద్విచక్రవాహనదారులు జారిపడుతున్నారని, ఆస్పత్రుల పాలవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయాలి

నిత్యం వేలాది మంది వాహనదారులు ఈ రోడ్డులో ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో దిచక్రవాహనాలతో పాటు కార్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలి.
- రమేశ్, కూకట్‌పల్లి

త్వరలో పనులు ప్రారంభిస్తాం

హైటెన్షన్ రోడ్డు నుంచి మెట్రో వైపు వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించాం. నిధుల మంజూరు కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశాం. టెండర్ ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం.
- ప్రసన్న, కూకట్‌పల్లి ఏఈ



సాయిబాబానగర్ నుంచి మెట్రో వైపు వెళ్లే దారిలో గుంతలు





కల్యాణ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు



ఎన్నికల ప్రచారంలో బండి రమేశ్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మంత్రి జూపల్లి

బాలానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి జూపల్లి కృష్ణారావు, డెయిరీ డెవలప్‌మెంట్ చెర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్‌నగర్‌లో గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్యాణ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహారావు, నాయకులు బీవీ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరి, లక్ష్మి, అనూష, రాజకుమార్‌గౌడ్, శివ జెల్ల, మహేశ్‌ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి..

కేపీహెచ్‌బీకాలనీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అవినీతి బీఆర్‌ఎస్, అభివృద్ధి కాంగ్రెస్ మధ్య జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు కోసం సోమవారం మధురానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గత రెండు పర్యాయాలు బీఆర్‌ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. అభివృద్ధికి పట్టం కట్టాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు ఇస్తూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను ప్రదర్శించే వేదిక 'యువ్ ఉత్సవ్'

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు



కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

రాయదుర్గం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): యువ్ ఉత్సవ్ ఒక వేడుక కాదని, ఇది ప్రతిభను ప్రదర్శించేందుకు, ఆలోచనలను పంచుకునే వేదికగా భావించాలని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉత్సవ్‌ను సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. తాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సంస్థ సార్క్ దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మాల్దీవ్స్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల సరిహద్దులకు సంబంధించినదని, బిజినెస్ స్కూల్స్ వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్ మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న యువతను చూశానన్నారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ.. భారత్‌లోని యువత మార్పును కోరుకునే సృష్టికర్తలన్నారు. యువతలో దాగిన శక్తి, సృజనాత్మకత, సంకల్పం, దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏడీఈ సూర్యప్రకాశ్, ఏఈలు



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వినియోగదారులు

విద్యుత్ వినియోగదారుల సదస్సుకు స్పందన

బాలానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సదస్సుకు మంచి స్పందన లభించిందని బాలానగర్ ఏడీఈ పులి సూర్యప్రకాశ్ అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బాలానగర్ ఏడీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఏఈలతో కలిసి వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్థీవ్‌వాడకు చెందిన 15 మంది విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. తమ బస్తీలోని వారంతా పేదవారని, వారికి ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు లేవని, తమను ప్రత్యేకంగా గుర్తించి నోటరీ ద్వారా మీటర్లను అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఉన్నతాధికారులను సంప్రదించి నిర్ణయం తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో బాలానగర్, ఫిరోజ్‌గూడ ఏఈ రాణీభాయి, వీణ, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ అందిస్తాం..

అల్లాపూర్: మెరుగైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామని అల్లాపూర్ సెక్షన్ ఏఈ రాకేశ్‌గౌడ్ తెలిపారు. కొత్తగూడ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించారు. స్పందించిన విద్యుత్ అధికారులు కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వినియోగదారులకు అధికారులు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ పాండ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర్ ఇతర అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం

బీఆర్‌టీయూ నాయకుడు రవి



యాజమాన్యం అందజేసిన చెక్కును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న రవి

బాలానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాయాలని చూసే యాజమాన్యాల ఆటలు ఇక చెల్లవని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి అన్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడలోని వెంకటరమణ లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న సోని కుమారి అనే కార్మికురాలిపై యంత్రం పడటంతో శనివారం మృతిచెందింది. యాజమాన్యం సోనికుమారి కుటుంబాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంతో కార్మిక నాయకుడు రవి సంస్థ యాజమాన్యంతో చర్చించి మృతురాలి భర్త, కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరాడు. స్పందించిన యాజమాన్యం సోనికుమారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు, అంత్యక్రియల నిమిత్తం రూ.75 వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేసింది. ఆ చెక్కును మృతురాలి భర్త రాజ్‌కుమార్, కుటుంబ సభ్యులకు సోమవారం రవి అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త మాట్లాడుతూ.. యాజమాన్యంతో మాట్లాడి తనకు సాయం చేసిన రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

● కార్పొరేటర్ శిరీష



రాజీవ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని, కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గెలుపులో భాగస్వాములు కావాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని శిరీష ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావు, ధనలక్ష్మి, విఠల్, బజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించండి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలని సోమవారం ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు.
-హైదర్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 40, బెండకాయ 45, పచ్చిమిర్చి 28, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 18, బీన్స్ 80, క్యారెట్ 65, గోబిపువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 45, క్యాప్సికం 40, ఆలుగడ్డ 26, కీర 18, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 28, కంద 45, ఉల్లిపొరక 60, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి టౌన్‌ప్లానింగ్-14, ఇంజనీరింగ్-8, శానిటేషన్-1 చొప్పున మొత్తం 23 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జడ్సీ ఆదేశాల మేరకు వెంటనే సంబంధిత సర్కిల్స్ అధికారులకు ఆన్‌లైన్ చేసి పరిష్కారానికి పంపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

● కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు


హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం తేవాలంటూ కుటుంబ సభ్యలతో కలిసి భార్యను వేధిస్తున్న కానిస్టేబుల్‌పై సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ నరసింహులు, సౌమ్యకు కొంతకాలం క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో సౌమ్య కుటుంబ సభ్యులు రూ.25లక్షల నగదు, అరకిలో బంగారం, 242 గజాల ఇంటి స్థలాన్ని కట్నంగా ఇచ్చారు. అయితే పెళ్లి అనంతరం భార్యాభర్తలు చందానగర్‌లో కాపురం పెట్టారు. కట్నం సరిపోలేదని, అదనపు కట్నం కావాలని నరసింహులు, అతని కుటుంబ సభ్యులు సౌమ్యను వేధిస్తున్నారు. మరో రూ.10లక్షల నగదు, హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు కావాలని ఒత్తిడి చేశారు. ఈ విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అదనపు కట్నం ఇచ్చే స్తోమత తమకు లేదని వారు తేల్చి చెప్పారు. అప్పటి నుంచి బాధితురాలికి భర్త, అత్తమామల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. వారి వేధింపులు భరించలేని సౌమ్య పుట్టింటికి వచ్చి సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

కుత్బుల్లాపూర్‌లో ప్రైవేట్ కళాశాలల బంద్

కుత్బుల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కళాశాలలు బంద్ చేయడంతో విద్యార్థులు ఇంటికి తిరిగివెళ్లారు. పూర్తి బకాయిలను చెల్లించాలని అడిగితే విజిలెన్స్ పేరుతో బెదిరించడం సరైందని కాదని కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి.







అదనపు కట్నం కోసం వేధింపులు

● కానిస్టేబుల్‌పై కేసు నమోదు

హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం తేవాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి భార్యను వేధిస్తున్న కానిస్టేబుల్‌పై సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ నరసింహులు, సౌమ్యకు కొంత కాలం క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో సౌమ్య కుటుంబ సభ్యులు రూ.25లక్షల నగదు, అరకిలో బంగారం, 242 గజాల ఇంటి స్థలాన్ని కట్నంగా ఇచ్చారు. అయితే పెళ్లి అనంతరం భార్యాభర్తలు చందానగర్‌లో కాపురం పెట్టారు. కట్నం సరిపోలేదని, అదనపు కట్నం కావాలని నరసింహులు, అతని కుటుంబ సభ్యులు సౌమ్యను వేధిస్తున్నారు. మరో రూ.10లక్షల నగదు, హైదరాబాద్‌లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాటు కావాలని ఒత్తిడి చేశారు. ఈ విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అదనపు కట్నం ఇచ్చే స్తోమత తమకు లేదని వారు తేల్చి చెప్పారు. అప్పటి నుంచి బాధితురాలికి భర్త, అత్తమామల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. వారి వేధింపులు భరించలేని సౌమ్య పుట్టింటికి వచ్చి సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.


కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

ప్రతిభను ప్రదర్శించే వేదిక 'యువ్ ఉత్సవ్'

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): యువ్ ఉత్సవ్ ఒక వేడుక కాదని, ఇది ప్రతిభను ప్రదర్శించేందుకు, ఆలోచనలను పంచుకునే వేదికగా భావించాలని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉత్సవ్‌ను సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. తాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సంస్థ సార్క్ దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మాల్దీవ్స్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల సరిహద్దులకు సంబంధించినదని, బిజినెస్ స్కూల్స్, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్ మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న యువతను చూశానన్నారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ.. భారత్‌లోని యువత మార్పును కోరుకునే సృష్టికర్తలన్నారు. యువతలో దాగిన శక్తి, సృజనాత్మకత, సంకల్పం, దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలన్నారు.


వేంకటేశ్వరస్వామి తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా వేంకటేశ్వరస్వామి తెప్పోత్సవం

ఖేల్‌కాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా బీహెచ్ఈఎల్, ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్ తదితర కాలనీల్లోని దేవాలయాల్లో జరుగుతున్న కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా సోమవారం విశేష పూజలు నిర్వహించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో ఉన్న వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు జరిగాయి. ఉపాలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారి పుష్కరిణిలో తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఎంఐజీ కాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో కార్తీక ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ జి.మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో తులసీ కల్యాణం కనులపండువగా జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీకాంత్ తదితరులు


విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

మియాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మదీనగూడ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎల్.జనప్రియ, ఏడీఈలు హరికృష్ణ, ప్రసాద్, ఏఈలు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను నమోదు చేసుకొని పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ ఎస్ఈ రవికుమార్ వినియోగదారులకు, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ కలశ ప్రతిష్ఠ పూజలు

చందానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ రాజీవ్ నగర్‌లోని గండమ్మ తల్లి దేవాలయంలో కలశ ప్రతిష్ఠ పూజలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ మిర్యాల రాఘవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మిర్యాల ప్రీతమ్, యామిని దంపతులు విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.







మృత్యు శకటాలు..!

(5వ పేజీ తరువాయి)

తదితర ప్రాంతాలన్నీ ఖరీదైన ప్రాంతాలు. ఇక్కడ అనేక కంపెనీలు, పరిశ్రమలు కొలువుదీరాయి. వందల సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల నిర్మాణాలు జరుగుతుంటాయి. కొండలు, గుట్టలతో కూడిన ప్రాంతాల నుంచి నిర్మాణ సమయంలో బయటకు తీస్తున్న పెద్ద పెద్ద బండరాళ్లు, మట్టిని తరలించడానికి వందల సంఖ్యలో టిప్పర్లను ఉపయోగిస్తున్నారు. ఆయా వాహనాలు పగలు, రాత్రి తేడా లేకుండా దూకుడుగా పరుగులు పెడుతున్నాయి. రాత్రి పది దాటిందంటే చాలు రహదారుల వెంట పదుల సంఖ్యలో టిప్పర్లు చక్కర్లు కొడుతుంటాయి. నిజానికి రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 6.00 గంటల వరకు సమయం పాలన పాటించాల్సి ఉన్నప్పటికీ నిబంధనలకు తిలోధకాలు ఇస్తున్న కొందరు అరాచకం సృష్టిస్తున్నారు. పెద్దపెద్ద బండరాళ్లను, కంకర, కచరా రాళ్లను టిప్పర్‌లో లోడ్ చేస్తున్న నిర్వాహకులు, డ్రైవర్లు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వెనక ఉండే డోర్‌ను బిగించకుండా అజాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారు. కొంతమంది చిన్న డోర్లు మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బండరాళ్లు దొర్లి కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వెనుక నుంచి వచ్చే వాహనదారులు, ప్రజలు దుర్మరణం పాలవుతున్నారు. కేవలం చలానాలకు మాత్రమే పరిమితం అవుతున్న పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయడంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

పోలింగ్.. ట్రోలింగ్..!

(5వ పేజీ తరువాయి)

ప్రధానాంశాలు అత్యల్ప కాలంలో వేలమందికి చేరాలంటే సామాజిక మాధ్యమాల ద్వారానే సాధ్యం. దీనినే రాజకీయ పార్టీలు ప్రధాన ప్రచార మాధ్యమంగా వినియోగిస్తున్నాయి. ఫేస్‌బుక్‌లో షేరింగ్, వాట్సాప్‌లో లింకులు, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపిస్తే సరిపోతుంది అని చాలా మంది అనుకుంటారు. నాయకులు పంపించే సమాచారం తక్కువ సమయంలో చేరవేసేందుకు డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీలతోనూ అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. కొందరు వీడియోల ఎడిటింగ్, కంటెంట్ క్రియేషన్ కోసం పలు సంస్థల సేవలు వినియోగించుకుంటున్నాయి.

ఆన్‌లైన్ సర్వేలు

ఎన్నికలు వస్తున్నాయంటే గెలుపోటములపై జోరుగా సర్వేలు జరుగుతుంటాయి. వివిధ ప్రాంతాలకు వెళ్లి ఓటు ఎవరికి వేస్తారు అనే ప్రశ్నలు వేసి సర్వే చేయడం ఓ విధానం. కచ్చితమైన సమాచారం రావాలంటే ప్రశ్నావళి తయారు చేసి వాటిని కిందిస్థాయి నుంచి సమాధానాలు చెప్పిస్తే సరైన సర్వే ఫలితాలు వస్తాయనే అభిప్రాయం ఉంది. ఏజెన్సీల ద్వారా రాజకీయ పార్టీలు ఈ విధానం అవలంబిస్తున్నాయి. ఇప్పుడు ఆన్‌లైన్ సర్వేలు జోరందుకున్నాయి. ఏదో ఒక యూట్యూబ్ చానెల్ లోగో పెట్టి ఈసారి ఎవరికి ఓటు వేస్తారు అంటూ ఆన్‌లైన్‌లోనే ప్రశ్నించి తమ వారితో ఓ డేటా రూపొందించి మార్కెట్‌లోకి పంపిస్తున్నారు. పార్టీలకు అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియాలో ఈ ట్రిక్‌తో ఓట్లను కొల్లగొట్టే యత్నం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. రోజుల తరబడి నిర్వహించే ఆన్‌లైన్ సర్వేలు వాస్తవానికి దూరంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు.

పొడిచి.. పొడిచి చంపేశారు

(5వ పేజీ తరువాయి)

కారు ఎందుకు ఎక్కాడు? అతడికి, దుండగులకు మద్యం మత్తులో ఘర్షణ జరిగిందా, పాతకక్షలే హత్యకు కారణామా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మురళీ కృష్ణకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. తన భర్త ఆదివారం ఉదయం 9:30 గంటల సమయంలో తన అన్నను కలవడానికి జిల్లెలగూడకు వెళ్లాడని, అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో తన మేనల్లుడి సెల్‌ఫోన్‌తో కాల్ చేసి రేపు ఉదయం ఇంటికి వస్తానని చెప్పాడని భార్య కొయ్యాడ తులసీ రత్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

చదివేది ఒక చోట.. నామినల్ రోల్స్ మరో చోట..!

(5వ పేజీ తరువాయి)

ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. అయితే పరీక్షల ఫీజు చెల్లింపు మొదలుకాకముందే పలు యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాయి. తమ స్కూల్‌కు గుర్తింపు లేకపోవడంతో ఇతర పాఠశాల నుంచి సదరు నిర్వాహకులు ఫీజు కట్టించాల్సి వస్తోంది. దీంతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.2 వేలు వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఇప్పటికే వారికి ఆదేశాలు కూడా జారీ చేసినట్లు తెలిసింది. హిమాయత్‌నగర్, ముషీరాబాద్, ఖైరతాబాద్, నాంపల్లి, సైదాబాద్, గోల్కొండ మండలాల్లోని పలు పాఠశాలల నిర్వాహకులు ఈ మేరకు ముందుకుసాగుతున్నట్లు సమాచారం. ప్రైవేట్ స్కూళ్లపై డిప్యూటీ ఐఓఎస్ (మండల విద్యాధికారి), డిప్యూటీ ఈఓల పర్యవేక్షణ లేకపోవడంతో ఆయా పాఠశాలల ఇష్టారాజ్యం నడుస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

డెత్ జర్నీ

(5వ పేజీ తరువాయి)

ఇలా చాలా మంది కంకర కుప్ప కూరుకుపోయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరికొంత మంది తల మాత్రమే బయటకు కనిపిస్తూ శరీరమంతా కంకరలో మునిగి సహాయం కోసం అర్థిస్తున్న తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని ఉలిక్కిపాటుకు గురి చేసింది. మృతదేహాలను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి సామూహికంగా పోస్ట్ మార్టమ్ ముగించి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న తీరు హృదయాన్ని ద్రవింపజేసింది. తల్లిదండ్రులను పోగుట్టుకున్న పిల్లలు, పిల్లలను పోగుట్టుకున్న తల్లిదండ్రులు, భర్తలను కోల్పోయిన భార్యలు, భార్యలను కోల్పోయిన భర్తల రోదనలతో ఆస్పత్రి పరిసరాలు మారుమోగాయి.

కన్నీటి పర్యంతం.. ఊహకందని విషాదం

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో తమ ఆప్తులను కోల్పోయిన బాధిత కుటుంబాలు ఊహకందని విషాదాన్ని తలుచుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. మరో గంటన్నర సేపట్లో గమ్యస్థానాలను చేరుకుంటామన్న ధీమాతో ఉన్న ప్రయాణికుల్లో 19 మందిని మృత్యుశకటంలా వచ్చిన టిప్పర్ బలిగొంది. సోమవారం ఆర్టీసీ అద్దె బస్సులో తాండూరు నుంచి బయలుదేరిన ప్రయాణికుల్లో చాలా వరకు నిద్రకు ఉపక్రమించారు. మార్గమధ్యలో ధారూరు, వికారాబాద్, మన్నెగూడల్లో ప్రయాణికులు బస్సు ఎక్కారు. మీర్జాగూడ శివారులో బస్సును టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో తాండూరు ప్రాంతానికి చెందిన మూడు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. కోలుకోలేనంతగా చితికిపోయాయి. ముగ్గురు కూతుళ్లను కోల్పోయిన ఎల్లయ్య, ఆయన భార్య బంధువుల రోదనలు అందరినీ కలచివేశాయి. తమ ముగ్గురు కూతుళ్లను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆవేదన చూసి అక్కడున్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. అదే విధంగా ఈ ప్రమాదంలో తాండూరు పట్టణానికి చెందిన తండ్రి, కూతురుతో పాటు 40 రోజుల పసికందు ప్రాణాలు కోల్పోవడం అందరి హృదయాలను కలచివేసింది. యాలాల్ మండలం, హాజీపూర్‌కు చెందిన భార్యాభర్తలు ఈ ప్రమాదంలో మృతి చెందడంతో వారి ఇద్దరు కూతుళ్ల భవానీ, శివలీలలు అనాథలుగా మారారు.

ఈ గుంతే ప్రమాదానికి కారణమా.?!


ప్రమాద స్థలంలో రోడ్డుపై గుంత

హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై మీర్జాగూడ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దగ్గర రోడ్డుపై ఉన్న పెద్ద గుంతే ఈ ప్రమాదానికి కారణమై ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. మూలమలుపులో ఆర్టీసీ బస్సు- టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనను పరిశీలిస్తే రోడ్డుపై ఉన్న గుంతనే కారణం కావొచ్చని స్థానికులు చెబుతున్నారు. గుంతను తప్పించబోయి బస్సును ఢీకొట్టినట్లు భావిస్తున్నారు.

కార్మికుల పీఎఫ్ వివరాలు వెల్లడించాలి

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం


అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నిజాంపేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు కట్ చేస్తున్న పీఎఫ్ వివరాలను వెల్లడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మమాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగంలో జమ చేస్తున్న పీఎఫ్ వివరాలను తెలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ది హ్యాకథాన్ ప్రారంభం

నిజాంపేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి వార్షిక జాతీయ, సాంకేతిక సింపోజియం కన్వెర్జెన్స్ 27వ ఎడిషన్‌లో భాగంగా రెండు రోజుల పాటు జరిగే ది హ్యాకథాన్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డా.మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. 'కన్వెర్జెన్స్ 2కే25ఆర్ కేవలం ఒక హ్యాకథాన్ మాత్రమే కాదు. ఇది ఊహాశక్తి, ఆవిష్కరణ లక్ష్యసాధన వేడుకల'ని ఆయన అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, కళాశాల జర్నల్ సెక్రటరీ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్‌కు తిలకం పెడుతున్న మహిళ

బీఆర్ఎస్‌తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి

● కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సోమవారం ఆయన బోరబండ డివిజన్‌లోని స్వరాజ్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని విజయ్‌శేఖర్‌గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డినగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్

ఉర్సు ఉత్సవాలకు సహకరిస్తా

● డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్

పేట్‌బషీరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలకు తన వంతు సహకారం అందిస్తానని రంగారెడ్డి డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ అన్నారు. చింతల్ డివిజన్‌లోని హెచ్ఎంటీ కాలనీలో జరిగే హజరత్ జిందాసా మదర్ ఉర్సు ఉత్సవాల పోస్టరును సోమవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఉర్సు ఉత్సవాలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కెంఎం ప్రతాప్ దర్గా కమిటీ సభ్యులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు ఖాదర్, షేక్ బాబామియా, గౌస్‌బాయ్, రశాద్, షేక్‌గౌడ్, ముంక్తాజ్ తదితరులు పాల్గొన్నారు.


కళాశాల ముందు నిరసనలో అధ్యాపకులు

కుత్బుల్లాపూర్‌లో ప్రైవేట్ కళాశాలల బంద్

కుత్బుల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కళాశాలలు బంద్ చేయడంతో విద్యార్థులు ఇంటికి తిరిగివెళ్లారు. పూర్తి బకాయిలను చెల్లించాలని అడిగితే విజిలెన్స్ పేరుతో బెదిరించడం సరైందని కాదని కళాశాలల యాజమాన్యాలు అన్నారు. చింతల్‌లో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నల్ల జయశంకర్‌గౌడ్, రమేష్‌బాబు, నవీన్‌రాజు, ప్రొఫెసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు

● తరచూ రోడ్డు ప్రమాదాలు
● పట్టించుకోని అధికారులు
● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కుత్బుల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పాదచారుల సౌకార్యర్థం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు వ్యాపార కేంద్రాలుగా, సర్వీస్ రోడ్లు పార్కింగ్ అడ్డాలుగా మారాయి. దీంతో పాదచారులు రోడ్డుపై నడుస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా అధికారులు ఇవేమీ పట్టనట్లు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


గాజులరామారం రోడ్డులో ఫుట్‌పాత్ ఆక్రమణ

యథేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

పెరిగిన జనాభా, వాహనాల వల్ల పాదచారులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రధాన రహదారులకు ఇరువైపులా ప్రభుత్వం ఫుట్‌పాత్‌లను నిర్మించిన విషయం తెలిసిందే. ఆ ఫుట్‌పాత్‌లు పాదచారులకు కాకుండా వ్యాపారులకు ఉపయోగపడుతున్నాయి. చింతల్ డివిజన్‌లోని చింతల్, సాయినగర్, చంద్రానగర్ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రొడామేస్త్రీనగర్ నుంచి గాజులరామారం వెళ్లే రోడ్డు మరీ దారుణంగా మారింది. ఫుట్‌పాత్‌లపై ఏకంగా మెకానిక్ షాపులు, ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్, సూర్యానగర్ తదితర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీనివల్ల పాదచారులు రోడ్డుపైనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.


రొడామేస్త్రీనగర్‌లో ఫుట్‌పాత్‌పై కొనసాగుతున్న వ్యాపారం

రోడ్డుపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు ప్రమాదాలకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వీడి ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


సూర్యనగర్‌లో ఫుట్‌పాత్‌పై మెకానిక్ షాపు నిర్వహిస్తుండడంతో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ యువతి

ఫుట్‌పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ జామ్



ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను చేయడం వల్ల పాదచారులు మళ్లీ రోడ్డుపై నడుస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అవుతోంది. పాదచారులు రోడ్డుపై నడుస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి. **- ఆదిత్య, చింతల్ వాసి**

ఫుట్‌పాత్ ఆక్రమణలను అరికట్టాలి



చింతల్ ప్రధాన రహదారికి ఇరువైపులా గల ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసం కాకుండా వ్యాపారస్థుల కోసమే కట్టించినట్లుగా మారింది. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. వెంటనే అధికారులు స్పందించి ఫుట్‌పాత్ ఆక్రమణలను అరికట్టాలి.

- నర్సింహారావు, బాపునగర్ వాసి

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిరసన హాస్యాస్పదం

● సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసుఫ్



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసుఫ్

జీడిమెట్ల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల కబ్జాపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిరసన హాస్యాసదంగా ఉందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసుఫ్ అన్నారు. షాపూర్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శి స్వామిలతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధితో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. కేవలం వ్యక్తిగతంగా రాజకీయ ప్రచారాల కోసం మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని వారు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల మాటలు చూస్తే దొంగలే దొంగలు అన్న చందంగా ఉందన్నారు. కుత్బుల్లాపూర్‌లోని పరికి చెరువు, చింతలచెరువు, ఏపీఎస్ఎఫ్‌సీ భూములు, జగద్గిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయ భూములను రక్షిస్తామని హైడ్రా అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించారని గుర్తు చేశారు. నేడు పేద ప్రజల వద్దకు వెళ్లి మాత్రమే అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం సరికాదన్నారు. గతంలో కూల్చినచోట నిర్మాణాలు చేపడుతున్న వాటిపై హైడ్రా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రతిభను ప్రదర్శించే వేదిక 'యువ్ ఉత్సవ్'

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు


కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

రాయదుర్గం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): యువ్ ఉత్సవ్ ఒక వేడుక కాదని, ఇది ప్రతిభను ప్రదర్శించేందుకు, ఆలోచనలను పంచుకునే వేదికగా భావించాలని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)లో స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉత్సవ్‌ను సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. తాను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సంస్థ సార్క్ దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా మాల్దీవ్స్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల సరిహద్దులకు సంబంధించినదని, బిజినెస్ స్కూల్స్, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్ మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ విద్యలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్న యువతను చూశానన్నారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ.. భారత్‌లోని యువత మార్పును కోరుకునే సృష్టికర్తలన్నారు. యువతలో దాగిన శక్తి, సృజనాత్మకత, సంకల్పం, దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏడీఈ సూర్యప్రకాశ్, ఏఈలు


విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికుడు

విద్యుత్ వినియోగదారుల సదస్సుకు స్పందన

బాలానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సదస్సుకు మంచి స్పందన లభించిందని బాలానగర్ ఏడీఈ పులి సూర్యప్రకాశ్ అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బాలానగర్ ఏడీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఏఈలతో కలిసి వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్థీవ్‌వాడకు చెందిన 15 మంది విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. తమ బస్తీలోని వారంతా పేదవారని, వారికి ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు లేవని, తమను ప్రత్యేకంగా గుర్తించి నోటరీ ద్వారా మీటర్లను అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఉన్నతాధికారులను సంప్రదించి నిర్ణయం తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో బాలానగర్, ఫిరోజ్‌గూడ ఏఈ రాణీభాయి, వీణ, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ అందిస్తాం..

అల్లాపూర్: మెరుగైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామని అల్లాపూర్ సెక్షన్ ఏఈ రాకేశ్‌గౌడ్ తెలిపారు. కొత్తగూడ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించారు. స్పందించిన విద్యుత్ అధికారులు కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వినియోగదారులకు అధికారులు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ పాండ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రశేఖర్ ఇతర అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 220 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్యభార్గవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగిరినగర్ చౌరస్తా, అంబేడ్కర్‌నగర్, ఉమాదేవినగర్, జననీ స్కూల్‌లైన్, చంద్రగిరినగర్ దర్గాలైన్, చంద్రగిరినగర్ బాలాజీ స్కూల్ లైన్, వీపీనగర్ మసీద్‌లైన్, శ్రీవేణుహిల్స్‌కాలనీ, కైలాస్‌హిల్స్, జహంగీర్ బస్తీలైన్, ఇందిరానగర్ బీ నగర్‌లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్‌లోని భగత్ సింగ్‌నగర్‌లో నిలిచిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం అధికారులు ప్రారంభించారు. 'అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. స్పందించిన అధికారులు సీసీ రోడ్డును వేసేందుకు పనులను ప్రారంభించారు. త్వరలో సీసీ రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేస్తామని అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


బాలరాజు(ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దేవరయాంజాల్ గ్రామానికి చెందిన గొడుగు బాలరాజు(44) తన ఇంటి ముందున్న భవాని డయాగ్నోస్టిక్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన నిల్చుని ఉన్నాడు. తూముకుంట నుంచి దేవరయాంజాల్ వైపు వస్తున్న డీసీఎం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా తన వాహనాన్ని నడిపి బాలరాజును ఢీకొట్టాడు. దీంతో ఆయన తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో గాంధీ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం

● బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి

బాలానగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాయాలని చూసే యాజమాన్యాల ఆటలు ఇక చెల్లవని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి అన్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడలోని వెంకటరమణ లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న సోని కుమారి అనే కార్మికురాలిపై యంత్రం పడటంతో శనివారం మృతిచెందింది. యాజమాన్యం సోనికుమారి కుటుంబాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంతో కార్మిక నాయకుడు రవి సంస్థ యాజమాన్యంతో చర్చించి మృతురాలి భర్త, కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరాడు. స్పందించిన యాజమాన్యం సోనికుమారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు, అంత్యక్రియల నిమిత్తం రూ.75 వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేసింది. ఆ చెక్కును మృతురాలి భర్త రాజ్‌కుమార్, కుటుంబ సభ్యులకు సోమవారం రవి అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త మాట్లాడుతూ.. యాజమాన్యంతో మాట్లాడి తనకు సాయం చేసిన రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పేట్‌బషీరాబాద్/కుత్బుల్లాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జీఎం మాధవి, డీసీ నర్సింహులు అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 5 ఫిర్యాదులు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి 20 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజావాణిలో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, పునరావృతమయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. కార్యక్రమంలో జలమండలి జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్మీ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: బీజేపీ


కలెక్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

దుండిగల్: దుండిగల్ మండలంలో ఆర్మీకి చెందిన భూమిని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో బీజేపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహకారంతో వారి అనుచరులు కిషన్‌రావు, వారి కుమారులు దాదాపు 3.06 ఎకరాల ఆర్మీ ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని ప్రహారీ నిర్మాణం చేపట్టడమే కాక వెంచర్‌ను తయారు చేసి, ప్లాట్లుగా విభజించి, దాదాపు 100 కోట్ల విలువైన స్థలాన్ని వారి ఆధీనంలో ఉంచుకున్నారన్నారని ఆరోపించారు. వెంటనే ఆర్మీ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. కబ్జాదారులకు సహకరించిన దుండిగల్, అల్వాల్ తహసీల్దార్లు, జీహెచ్ఎంసీ అల్వాల్ డిప్యూటీ కమిషనర్‌లపై శాఖాపరంగా విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరుణ్‌రావు, చందు, ఈశ్వర్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.



డీసీకి ఫిర్యాదు చేస్తున్న ప్రజలు

కలెక్టర్‌కు వినతి

జీడిమెట్ల: జగద్గిరిగుట్టలో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను నిర్మించాలని కోరుతూ ప్రజావాణిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూచౌదరికి కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య, అమర్‌బాబు, రమేష్‌గౌడ్, ప్రేమ్ కుమార్‌లు వినతిపత్రం అందించారు. జగద్గిరిగుట్టకు మంజూరైన గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే గతంలో మంజూరైన గురుకుల పాఠశాలలతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను జగద్గిరిగుట్టలో నిర్మించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

● కానిస్టేబుల్‌పై కేసు నమోదు

హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం తేవాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి భార్యను వేధిస్తున్న కానిస్టేబుల్‌పై సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ నరసింహులు, సౌమ్యకు కొంతకాలం క్రితం వివాహమైంది. పెళ్లి సమయంలో సౌమ్య కుటుంబ సభ్యులు రూ.25లక్షల నగదు, అరకిలో బంగారం, 242 గజాల ఇంటి స్థలాన్ని కట్నంగా ఇచ్చారు. అయితే పెళ్లి అనంతరం భార్యాభర్తలు చందానగర్‌లో కాపురం పెట్టారు. కట్నం సరిపోలేదని, అదనపు కట్నం కావాలని నరసింహులు, అతని కుటుంబ సభ్యులు సౌమ్యను వేధిస్తున్నారు. మరో రూ.10లక్షల నగదు, హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు కావాలని ఒత్తిడి చేశారు. ఈ విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పింది. అదనపు కట్నం ఇచ్చే స్తోమత తమకు లేదని వారు తేల్చి చెప్పారు. అప్పటి నుంచి బాధితురాలికి భర్త, అత్తమామల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. వారి వేధింపులు భరించలేని సౌమ్య పుట్టింటికి వచ్చి సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.